ఘనంగా గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర ముగింపు వేడుకలు

పోటెత్తిన భక్తజనం

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 16 (వాయిస్ టుడే): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామ శివారు ప్రాంతంలో మూడు రోజులుగా జరుగుతున్న గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర చివరి రోజు ఆదివారంతో ముగియనుంది. జాతర చివరి రోజు కావడంతో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా తో పాటుగా సరిహద్దు రాష్ట్రాలైన ఒడిస్సా, మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆదివాసులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. గుట్టపై వెలసిన మైసమ్మకు బోనాలు సమర్పించి జంతువులను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. జాతరలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ జాతరలో గిరిజనులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి.జాతర చివరి రోజు అమ్మవారిని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుట్ట కింద ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధారి ఖిల్లా జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, గత జాతరలో కన్నా ఈసారి ఏర్పాట్లు ఎక్కువగా చేశామని అన్నారు. ఎస్టీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కోసం సీఎం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. గాంధారి జిల్లా అభివృద్ధి చెందాలంటే ఫారెస్ట్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. రానున్న రోజుల్లో గాంధారి ఖిల్లా ను అన్ని విధాల అభివృద్ధి చేస్తా అని అన్నారు. నాయక పోడ్ కులస్తుల భవనం కోసం ల్యాండ్, 20 లక్షల ఫండ్స్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మందమర్రి మున్సిపాలిటీ ఎన్నికలకు కృషి చేస్తానని, నియోజకవర్గంలో 100 కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్, క్యాతనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, రఘునాథ రెడ్డి పారుపల్లి తిరుపతి, ఆదివాసి రాష్ట్ర మాజీ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్ ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేకం సంప్రోక్షణ మహోత్సవం ఘనంగా ఏర్పాట్లు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట యాదగిరిగుట్టలో ఈనెల 19 నుంచి 23 వరకు ఉత్సవాలు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బంగారు విమాన గోపురం మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవము బంగారు విమాన గోపురం ప్రతిష్ట మహోత్సవం ఘనంగా చేయాలని ఆలయ ఈవో భాస్కరరావు తెలిపరు యాదగిరిగుట్ట ఆలయంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ఈనెల 19 నుంచి 23 వరకు మహా కుంభాభిషేక ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 నుంచి 23 వరకు పంచకుండా ఆత్మక సుదర్శన నరసింహ మహా యాగం జరిపించడం దివ్య విమాన గోపురాన్ని స్వామివారికి అంకితమిస్తమన్నారు. 23.న ఉదయం11:54కి స్వర్ణ విమాన గోపురానికి కుంబాభిషేకం చేసి స్వామివారికి స్వర్ణ గోపురాన్ని సమర్పిస్తామన్నారు . ఐదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయి. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఈసీ పర్మిషన్ తీసుకొని విశిష్టత అతిథులైన సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో సహా ముఖ్య అతిథులకు ప్రత్యేక ఆహ్వానన్ని పంపిస్తున్నట్లు చెప్పారు. పరమహంస మధుర కవి రామానుజ జీయర్ స్వామి రానున్నట్లు ఈవో తెలిపారు రామానుజ జీయర్ స్వామి పరివేక్షణలో మహోత్సవాన్ని జరిపిస్తున్నట్లు తెలిపారు.

నాసాను చేజిక్కించుకున్న శ్రీచైతన్య స్టూడెంట్స్

– సుచిత్ర బ్రాంచ్ కొంపల్లి జోన్ విద్యార్థుల ప్రతిభ

ఎన్.ఎస్.ఎస్ కాంటెస్ట్ లివింగ్ ఇన్ హెల్దీ స్పేస్ కాంటెస్ట్ 2024 పోటీలో శ్రీ చైతన్య పాఠశాల సుచిత్ర బ్రాంచ్ విద్యార్థులు హానరబుల్ అవార్డును సొంతం చేసుకున్నట్లు యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యార్థులను కొంపల్లి జోన్ ఏ.జీ.యం. రమణారావు ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ నాసా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి వారి యొక్క ప్రతిభను తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొంపల్లి జోన్ ఏ.జీ.యం రమణారావు, ఆర్.ఐ.చక్రి, కొంపల్లి జోన్ కోఆర్డినేటర్స్ రవి, సీతారాం రెడ్డి, బ్రాంచ్ ప్రిన్సిపల్ సురేష్ , అకడమిక్ డీన్ వెంకట్, సి అండ్ ఐకాన్ ఇంచార్జ్ విజయ్ కుమార్, నాసా ఇన్చార్జ్ భార్గవి పాల్గొన్నారు.

నారాయణపూర్‌లో ఘనంగా చలి బోనాలు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 16: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా చలిబోనాలు నిర్వహించారు. ఊరందరు పోచమ్మకు మహిళలు బోనాలు ఎత్తుకొని పోచమ్మ వద్దకు డప్పుచప్పుల్ల మధ్య వెళ్లి సమర్పించారు. ఈ సందర్‌ంగా భక్తులు మాట్లాడుతూ పోచమ్మ దీవనలు గ్రామ ప్రజలపై ఉండాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారిగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్రీడలుప్రారంభించిన టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ : ఫిబ్రవరి 16(వాయిస్ టుడే ప్రతినిధి): చిన్నగట్టు లింగమంతుల జాతర సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో కబడ్డీ పోటీలను మరియు రాష్ట్రస్థాయి రెండు పాల పండ్ల ఎడ్ల పందెలను టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కనగాల నాగేశ్వరరావు, కొనుగుంట్ల రవికుమార్, మల్లెల బ్రహ్మయ్య, తక్కెళ్ళపాడు సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాస రావు,లు పాల్గొన్నారు. ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎడ్ల పందేలను చూడడానికి పెద్ద ఎత్తున చుట్టుపక్కన ఉన్న గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యరమాల బెంజిమాన్, మాజీ ఎంపీటీసీ ఎర్రమల క్రాంతి కుమార్, మాగంటి ముత్తయ్య, అలసగాని శరభయ్య, ముంద్రా రంగారావు, మేకల ప్రతాప్, శ్రీను, గోపీనాథ్, కోళ్లూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతర సరళిని పరిశీలించిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

సూర్యాపేట, ఫిబ్రవరి 16(వాయిస్ టుడే): దురాజుపల్లి పెద్దగట్టు జాతర సరళని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పోలీస్ కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి పరిశీలించారు. అనంతరం గుట్టు చుట్టూ భద్రత చర్యలను తనిఖీ చేశారు, పోలీసు బందోబస్తు ము పరిశీలించారు. పెద్దగట్టు పై దేవస్థానం వద్ద బందోబస్తు పరిశీలించారు. ఎగ్జిబిషన్ రోడ్డు, కోనేరు, VIP మార్గం, హైవే పై వాహనాల శ్రేణి, తూర్పు మెట్లు వద్ద బందోబస్తు, భద్రత చర్యలు తనిఖీ చేశారు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎస్పి వెంట అదనపు ఎస్పి నాగేశ్వరరావు, AR అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, DSP రవి, శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, SI,

శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాల ఆవిష్కరణ

భద్రాచలం, ఫిబ్రవరి 16 (వాయిస్ టు డే) 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం సందర్భంగా కరపత్రాలను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు. మార్చి 12 నుండి 23 వ. తేదీ వరకు కూనవరం రోడ్డు లో 23 వ. శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం లోని రాఘవ నిలయం (రెడ్డి సత్రం) లో జరిగిన ఒక కార్యక్రమం లో ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు కరపత్రాలు ఆవిష్కరించి, యాగం జయప్రదం కావాలని ఆకాంక్షించారు. స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తర యాగ కార్యక్రమంలో పెద్దయెత్తున కుటుంబ సమేతంగా భక్తులు హాజరు కావాలని కోరారు. మహిళల కొరకు సుమంగళి యాగం, . కుంకుమార్చన కార్యక్రమం ఉన్నట్లు తెలిపారు. విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చునని తెలిపారు. 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చార్య స్వామి, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు, బి . వెంకటరెడ్డి, ఎల్. వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్ట లక్ష్మీ వైభవ దీపిక సభ్యులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లిలో పేకాట స్థావరాలపై దాడి: 16 మంది అరెస్ట్

ఆసిఫాబాద్ జిల్లా, చింతనమానపెల్లి వాయిస్ టుడే : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చింతలమానేపల్లి మండలం బాబాసాగర్, దబ్బా గ్రామ శివారుల్లో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ నరేష్ నేతృత్వంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఈ దాడిలో 16 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.4,500 నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట జరుగుతుందని తెలిస్తే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

మద్దికుంట మత్తడి దగ్గర కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ముస్తాబాద్ /రాజన్న సిరిసిల్ల/ వాయిస్ టుడే ప్రతినిధి/ మెంగని రాజు/ ఫిబ్రవరి,16: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో మత్తడి దుంకుతున్న చెరువు దగ్గర కేటీఆర్ సేన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అపర భగీరథుడు తన ముందుచూపుతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రైతాంగం కొరకు కాలేశ్వరం ప్రాజెక్టు కట్టించి ఎత్తిపోతల ద్వారా ఆ ప్రాజెక్టులను నింపి ఆ ప్రాజెక్టుల పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి చెరువులు కుంటలను నింపడానికి కాలువలను తవ్వించి తెలంగాణ రైతాంగానికి నీటికష్టం లేకుండా చేసినటువంటి దర్శనికుడు రైతు ప్రదాత కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, మద్దికుంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కదిరె భూమయ్య, కదిరె తిరుపతి, కదిరె స్వామి గౌడ్, సూత్రం వేణు, దోనుకుల కరుణాకర్, సంఘం సునీల్, మండల దేవయ్య, గోక దేవరాజు, శాగల రాకేష్, కొర్రె సునీల్ కొల్లమద్ది నితిన్,ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, కోడె శ్రీనివాస్, ఆంజనేయులు, నరేంద్ర చారి, పోతారం సతీష్, సంజీవ్, మనీష్, వసంత్, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్, అశోక్, దేవేందర్, రాజు, శ్రీనివాస్, ఆనంద్, వంశీ, లక్ష్మణ్, స్వామి, రంజిత్ రాజు టిల్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 16: మధ్యాహ్న భోజన పథకం అమలు విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకుగాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ మరియు ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు.కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు– అమలు విధానాలు– పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు మరియు బిల్లులు వాటి మంజూరు కు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్ ఫైనాన్సు అధికారి శ్రీనివాస్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.